ఊరూరా వేడుకగా ఉగాది

గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి నియోజకవర్గాల్లో ఊరూరా ఉగాది వేడుకలను ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయాన్నే పిల్లలు, పెద్దలు అంతా ఇళ్లలో పూజాధికాలు చేసి విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. ఉగాది పచ్చడి తయారు చేసుకుని ఆరగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. పురోహితులు పంచాంగ పఠనం చేశారు. విశ్వావసు సంవత్సరంలో విశ్వమంతా వసుదైక కుటుంబంలా ఉంటుందని ప్రేమతో ప్రయాణం సాగించాలని పంచాంగకర్తలు చెప్పారు. చీపురుపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


శృంగవరపుకోట: ఎస్.కోటలో పంచాంగ పఠనం చేస్తున్న పురోహితుడు భాస్కరశర్మ


శృంగవరపుకోట: ధర్మవరం కేశవస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం


చీపురుపల్లి: చీపురుపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పూజలు చేస్తున్న నాయకులు


గుర్ల: గుర్లలో పంచాంగం చెబుతున్న పురోహితుడు


చీపురుపల్లి: చీపురుపల్లిలోని ఆంజనేయపురం మారుతీహరిహర క్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు


చీపురుపల్లి: చీపురుపల్లిలో పూజలందుకున్న కనకమహాలక్ష్మి అమ్మవారు


బొండపల్లి: దేవుపల్లిలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో పూజలందుకుంటున్న అమ్మవారు


బొండపల్లి: బి.రాజేరులో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎంపీపీ చలం నాయుడు


వేపాడ: వేపాడ పాలకేంద్రంలో పంచాంగ పఠనం చేస్తున్న పురోహితులు సాయిరాం శర్మ


గజపతినగరం రూరల్: మర్రివలసలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు


గంట్యాడ: పెదవేమలిలో పంచాంగ పఠనం చేస్తున్న పురోహితుడు


లక్కవరపుకోట: లచ్చింపేటలో పంచాగ శ్రవణంలో పాల్గొన్న రైతులు

క్లుప్తంగా

ఆలయాలకు వితరణ


కనకమహాలక్ష్మి ఆలయ ఈఓకు ట్యూబ్‌లైట్లు, ఎల్‌ఈడీ బల్బులు అందజేస్తున్న దాత సన్యాసిరావు

చీపురుపల్లి: పట్టణంలోని 18 ఆలయాలకు పట్టణవాసి కిల్లంశెట్టి సన్యాసిరావు తన తల్లిదండ్రులు ఆంజనేయులు, లక్ష్మీకుమారి జ్ఞాపకార్థం రూ.30 వేల విలువైన ట్యూబ్‌లైట్ సెట్లు, ఎల్‌ఈడీ బల్బులను ఆదివారం వితరణ చేశారు. స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఈఓ బి.శ్రీనివాస్‌కు ట్యూబ్‌లైట్ సెట్లు, ఎల్‌ఈడీ బల్బులు అందజేశారు. కార్యక్రమంలో గవిడి నాగరాజు, అద్దూరి సీతబాబు, వలిరెడ్డి రవీంద్రనాయుడు, బలగ రామారావు, ఎస్.వి.జి.శ్రీనివాసరావు, సూరు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఉగాది సంబరాలు


సాంప్రదాయ వస్త్రధారణతో సంబరాలకు హాజరైన విద్యార్థులు

బొండపల్లి: మండలంలోని కొత్త పనసలుపాడు ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం పూడి మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ వస్త్రధారణతో సంబరాలకు హాజరయ్యారు. ఉపాధ్యాయులు ఉగాది పండగ విశిష్టతను వివరించి, ఉగాది పచ్చడిపంచి పెట్టారు.

బ్యాడ్మింటన్ పోటీలు


క్రీడాకారులకు నియమాలు చెబుతున్న చీఫ్‌కోచ్ శ్రీరాములు

శృంగవరపుకోట: స్థానిక ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న క్రీడాకారుల మధ్య చీఫ్‌కోచ్ పి.శ్రీరాములు ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ పోటీలను ఆదివా రం నిర్వహించారు. క్రీడాకారులను సబ్ జూనియర్, జూనియర్, సీనియర్లుగా విభజించి సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో నిర్వహించిన పోటీలు ఉత్సాహంగా సాగాయి. చిన్నారులు అయిన క్రీడాకారుల మధ్య పోటీతత్వాన్ని పెంచేందుకు, క్రీడల పట్ల మక్కువ పెంచేందుకు ఈ పోటీలు ఏర్పాటు చేసినట్టు చీఫ్‌కోచ్ శ్రీరాములు చెప్పారు. రెండు రోజులు పాటూ ఈ పోటీలు నిర్వహించి విజేతలకు రంజాన్ సందర్భంగా సోమవారం సాయంత్రం బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు.

అన్నదానం


అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

చీపురుపల్లి: ఉగాది పండగ సందర్భంగా స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో పట్టణానికి చెందిన ఏపీఈపీడీసీఎల్ ఏఈ అద్దూరి సీతబాబు ఆర్థిక సహకారంతో ఆదివారం అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ప్రసాదం స్వీకరించా రు. దేవస్థానం ఈఓ బి.శ్రీనివాసరావు, ఇప్పిలి గోవింద, సూరుకుమార్, గవిడి నాగరాజు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు, వైస్ ఎంపీపీ సుధారాజు

శృంగవరపుకోట: మండలంలోని ముషిడిపల్లి గ్రామంలో సచివాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరు రఘురాజు, వైస్ ఎంపీపీ సుధారాజు ఆదివారం ప్రారంభించారు. పాదచారులు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వరుసగా నాలుగేళ్లుగా వ్యయప్రయాసలకు ఓరుస్తూ చలివేంద్రాలు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులను అభినందించారు. గ్రామపెద్దలు, యువత పాల్గొన్నారు.

నేడు బంగారమ్మ ఆలయ వార్షికోత్సవం

బొండపల్లి: మండల కేంద్రంలో బంగారమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. ఇప్పటికే కమిటీ అన్ని ఏర్పాట్లు చేశామని, అమ్మవారి ఆలయంతో పాటు విగ్రహానికి రంగులు వేసి ముస్తాబు చేశామన్నారు. సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తామని, భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేటి యూటీఎఫ్ సదస్సును విజయవంతం చేయండి

చీపురుపల్లి: విద్యారంగంతో పాటు ఆర్థిక సమస్యల సాధన కోసం యూటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో జరగనున్న ఉత్తరాంధ్ర పోరుబాట సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మీసాల అప్పలనాయుడు ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. శ్రీకాకుళంలోని అంబేడ్కర్ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని తెలిపారు. ఉద్యోగులకు డీఏ బకాయిలు చెల్లించాలని, ఐఆర్ ప్రకటిస్తూ సీఆర్‌సీ కోసం చైర్మన్‌ను నియమించాలన్న ప్రధాన డిమాండ్లతో పాటు ప్రతీ గ్రామ పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలని, ప్రాథమికోన్నత పాఠశాలలు యథావిధిగా కొనసాగించాలని, తెలుగు, ఇంగ్లిష్ మీడియంలు సమాంతరంగా అమలు చేయాల ని, సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలన్న డిమాండ్లతో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సదస్సుకు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు ఎన్.వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్.ప్రసాద్ హాజరవుతారని, ఉపాధ్యాయులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

కేర్ కమిటీలను క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న ఓటరు అక్షరాస్యత వేదిక అధ్యక్షుడు సూర్యారావు

శృంగవరపుకోట: రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఫర్ ఆల్కహాల్ అవేర్నెస్ అండ్ రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్ (కేర్)' కమిటీలను క్షేత్ర స్థాయిలో ఏర్పాటు చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని ఓటరు అక్షరాస్యత వేదిక అధ్యక్షుడు సూర్యారావు, సభ్యులు కోరారు. ఎస్.కోటలో 'సాక్షి'తో సూర్యారావు మాట్లాడుతూ మద్యపానం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించేందుకు ఎక్సైజ్‌శాఖ మంత్రి నేతృత్వంలో జిల్లా అధికా రులతో కేర్ కమిటీలు ఏర్పాటు చేస్తామని ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ కమిటీలను జిల్లాకే పరిమితం చేయకుండా, మండల, గ్రామస్థాయిల్లో అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన, మహిళా సంఘాల సభ్యులను చేర్చి కమిటీలు వేసి ప్రచారం చేయాలని కోరారు. ప్రతీ సీహెచ్‌సీ, పీహెచ్‌సీల్లో ఆల్కహాల్ డీఅడిక్షన్ మందులు అందుబాటులో ఉంచి డిఅడిక్షన్ సెంటర్ల నిర్వహణకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.కార్యక్రమంలో ఓటరు అక్షరాస్యత వేదిక సభ్యులు వి.సన్యాసప్పడు, ఎల్.సాంబమూర్తి, శేఖర్ పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు భోజనాలు


అనాథ పిల్లలతో ఎల్లమాంబ యువజన సేవాసంఘం సభ్యులు

వేపాడ: ఓబలయ్యపాలెం గ్రామానికి చెందిన ఎల్లమాంబ యువజన సేవాసంఘం సభ్యు లు ఎల్.కోట మండలంలోని ఆశ్రయపురం చిల్డ్రన్ హోమ్‌లో అనాథ పిల్లలకు ఆదివారం భోజనాలు ఏర్పాటు చేశారు. ఎల్లమాంబ యువజన సేవా సంఘం ఏర్పాటు చేసి 15 ఏళ్లు పూర్తికావడంతో అనాథ ఆశ్రమంలో పిల్లలకు ఉగాది పండగ రోజున భోజనాలు ఏర్పాటు చేశామని సంఘ సభ్యులు తెలిపారు.

గడ్డివాము దగ్ధం

గజపతినగరం రూరల్: మండలంలోని కొణిశ గ్రామంలో ఆదివారం సంభ వించిన అగ్నిప్రమాదంలో రైతు లోగిశ పైడయ్యకు చెందిన గడ్డివాము దగ్ధమ య్యింది. గడ్డివాముకు మంటలు అంటుకున్న వెంటనే స్థానికులు గజపతి నగరం అగ్నిమాపక కార్యా లయానికి సమాచారం అందించారు. అగ్నిమా పక అధికారి ఎం.ఎస్.వి. రవికుమార్ తన సిబ్బందితో వచ్చి మంటలను అదుపుచేశారు. ప్రమాదంలో రూ.20 వేల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయారు.

వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం


లక్కవరపుకోట: శ్రీరాంపురంలో సీతారామలక్ష్మణుల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు


లక్కవరపుకోట: ఖాసాపేటరామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి,రాంప్రసాద్ దంపతులు

లక్కవరపుకోట: శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా మండలంలోని శ్రీరాంపురంలో శ్రీరామచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వసంత నవరాత్రి ఉత్సవాలను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. సీతారామస్వామికి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం సీతారామలక్ష్మణుల ఉత్సవ విగ్రహాలను పల్లికీలో ఉంచి మేళతాళాల మధ్య ఊరేగించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శ్రీరామచారిటబుల్ ట్రస్టు కార్యదర్శి వేదుల మధురవాణి మాట్లాడుతూ 6వ తేదీన శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమంతో వసంత నవరాత్రి ఉత్సవాలు ముగిస్తాయని చెప్పారు..ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ తెన్నేటి సుబ్బారావు, సభ్యులు వడ్లమాని శేషావతారం, వేదుల సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఖాసాపేట గ్రామంలోని రామాలయంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి,రాంప్రసాద్ దంపతులు ప్రత్యేక పూజలు చేసి వసంత నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు.


వేపాడ: వేపాడలోని రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

వేపాడ మండలంలో..

వేపాడ:మండలంలోని వల్లంపూడి, వేపాడ, బొద్దాం, పాటూరు, సోంపురం తదితర గ్రామాల్లోని రామాలయాల్లో వసంత నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సీతారామ లక్ష్మణులకు ప్రత్యేక పూజలు చేశారు.

భానుడి భగభగలు

- మంటపుట్టిస్తున్న ఎండలు
- పెరిగిన ఉష్ణోగ్రతలతో ఉక్కిరిబిక్కిరి


ఎండ తీవ్రత వల్ల ఖాళీగా దర్శనమిస్తున్న ఎస్.కోట దేవీ జంక్షన్



శృంగవరపుకోట: వేసవి ఎండల తీవ్రత పెరిగింది. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరగడంతో అప్పుడే ఉక్కపోతలు ప్రారంభమయ్యాయి. సాధారణ సమయాల్లో ఉష్ణోగ్రతలు 28 నుంచి 30డిగ్రీల మధ్య ఉంటే వేసవిలో 32 నుంచి 36డిగ్రీల వరకూ నమోదయ్యేవి. అయితే ఈ ఏడాది మార్చిలోనే మండలంలో 40డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎస్.కోట చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఎండలు తీవ్రరూపు దాల్చాయి. ఒక్కసారిగా పెరిగిన ఉష్ణోగ్రతలతో నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు భానుడి దెబ్బకు మంచం పడుతున్నారు. పెరిగిన ఉష్ణోగ్రతల ధాటికి జనం విలవిల్లా డుతున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల మధ్య ప్రజలు తప్పని సరైతేనే రోడ్ల మీదికొస్తున్నారు.బయట తిరిగే వారు డీహైడ్రేషన్‌కు గురవుతున్నారు. ఎండల నుంచి రక్షణకు గొడుగులు, జేబురుమాళ్లు అడ్డంపెట్టుకుని, ఫ్రూట్‌జ్యూస్‌లు, శీతల పానీయాల షాపుల్ని ఆశ్రయిస్తున్నారు. ఎండ వేడికి తలనొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలతో ఆస్పత్రులకు వెళ్లాల్సివస్తోంది.

నష్టాల పాలు చేస్తున్న ఎండలు

ఎండల ధాటికి ప్రజలు ఇళ్లకే పరిమితమవుతుండడంతో వ్యాపారులు మధ్యాహ్న వేళలో దుకాణాలు మూసేయాల్సి వస్తోంది. వ్యాపారాలు సాగక వర్తకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళ ఒకటి రెండు గంటలు మినహా వ్యాపారాలు సాగడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. ఎండల తీవ్రతకు విద్యుత్ వైర్లు కరిగిపోవడం, తెగిపోవడం, ఫ్యూజులు పోవడం, జంపర్‌లు కొట్టేయడం, ట్రాన్స్‌ఫార్మర్‌లు పాడవడం వంటి సమస్యలు తప్పడం లేదు. లోడ్‌కు మించిన విద్యుత్ వినియోగంతో సమస్యలు వస్తున్నట్టు విద్యుత్‌శాఖ ఉద్యోగుల చెబుతున్నారు.


ఎస్.కోట పట్టణంలో గొడుగు నీడన వ్యాపారం చేస్తున్న వృద్ధురాలు

జాగ్రత్తగా ఉండాలి

ఎండలు చాలా తీవ్రంగా ఉన్నాయి. వడదెబ్బకు గురికాకుండా ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపాలి. శరీర ఉష్ణోగ్రత పెరగకుండా మజ్జిగ, మంచినీరు, ఓఆర్ఎస్ ద్రావణం, పళ్ల రసాలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి.

– డాక్టర్ హారిక, కొట్టాం పీహెచ్‌సీ

ఘనంగా శివపార్వతుల ఊరేగింపు


శివపార్వతులను ఊరేగిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు


ఆలయంలో హోమం చేస్తున్న అర్చకులు మణికంఠ

గజపతినగరం: ఉగాది పండగను పురస్కరించుకుని స్థానిక సంత తోటలోని భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామిఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో డప్పులు,వాయిద్యాలు, మేళతాళాల మధ్య శివపార్వతుల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కొప్పరవలసలో నిత్యాన్నదానం

వంగర: కొప్పరవలసలో తిరుపతి నవజీవన్ ట్రస్ట్‌కు చెందిన ఆచార్య కె.శ్రీధర్ ఆర్థికసాయంతో నిత్యాన్నదాన కార్యక్రమం ఆదివారం ప్రారంభించారు.అమృత కలశం పేరిట రోజూ కొప్పరవలస, మద్దివలస, కె.కొత్తవలస గ్రామాల్లోని దివ్యాంగులు, అనాథలు, ఒంటరి మహిళలకు క్యారేజీల ద్వారా భోజనం అందివ్వనున్నామని ట్రస్ట్ చీఫ్ మేనేజర్ సాదెం వెంకటరమణ తెలిపారు.